చిట్టినగర్, న్యూస్టుడే: ఒత్తిడిని అధిగమించి ఉన్నత స్థాయికి ఎదగాలని మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవీ విద్యార్థులకు సూచించారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్ విభాగం, కేబీఎన్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సౌండ్ మైండ్ అండ్ హెల్దీ లైఫ్ అనే అంశంపై సదస్సును గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జీవితంలో కౌమార దశ చాలా కీలకమైందన్నారు. ఈ క్రమంలో అనేక ఆకర్షణలు ఎదురవుతాయని, తద్వారా వారిని చెడు మార్గం వైపు తీసుకు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ఈ సమయంలో మనస్సును నియంత్రించుకోవటంతో పాటుగా చక్కటి నిర్ణయం తీసుకుంటే ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. సామాజిక మాధ్యమాలు కౌమార దశలో ఉన్న వారిని ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. వాటికి దూరంగా ఉండటంతో పాటుగా స్వయం నియంత్రణ దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. చిన్న పిల్లల నిపుణురాలు డాక్టర్ మాజేటి మాధవి మాట్లాడుతూ బాల్య దశ నుంచి కౌమార దశలోకి అడుగు పెట్టే విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కేబీఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.భాగ్యకుమార్, సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 30.11.2016 | NSS | Awareness Programme | "Golden Hour Project" | Dr. P. Ramesh Babu, Ramesh Hospitals, VZA | 120 | When the heart muscle becomes ischemic, the ischemia often causes chest pain. This is called angina pectoris. Everybody should take care of their heart. | Sri. V. Seshagiri Rao |





# అవగాహనతో గుండె జబ్బులు దూరం

మాట్లాడుతున్న వైద్యులు రమేష్

గుండె జబ్బులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

వన్‌టౌన్, నవంబర్ 30 (కేఎస్ఎస్): నిర్లక్ష్యాన్ని వీడి గుండె జబ్బులపై కొద్దిపాటి అవగాహన కల్గి ఉంటే అనేక సమస్యలకు దూరంగా ఉండవచ్చని ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణులు పి. రమేష్‌బాబు అన్నారు. నగరంలోని కెబియన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), రమేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ (డాక్టర్ రమేష్ హాస్పటల్స్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గోల్డెన్ హవర్ పేరుతో గుండె జబ్బులపై అవగాహనా కార్యక్రమాన్ని, ఉచిత హృద్రోగ వైద్య శిబిరం తదితర కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమేష్‌బాబు మాట్లాడుతూ గుండెలోని రక్తనాళాల్లో ఏర్పడే కొవ్వు ఫలితంగా రక్త సరఫరాకు విఘాతం ఏర్పడి గుండె సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ గుండెనొప్పి, పక్షవాతం వంటి సమస్యలు అప్పటికప్పుడు ఏర్పడేవి కావన్నారు. చాలా మంది దీన్ని గ్యాస్ నొప్పిగా భావించ సకాలంలో వైద్యుల వద్దకు వెళ్ళక నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గంటలోపు కనుక గుండెనొప్పిని గుర్తించి ఆసుపత్రికి వస్తే ప్రథమ చికిత్స చేసి సగానికి పైగా మరణాలను నివారించ వచ్చన్నారు. గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. రమేష్ హాస్పటల్స్ సలహాదారు డాక్టర్ ఎంసీ దాసు మాట్లాడుతూ ప్రతి ఏటా దేశంలో మూడు శాతం జీడిపి ప్రమాదాల ఫలితంగా మరణించిన ప్రజల మూలంగా తగ్గుతుందని నివేదికలు చెబుతున్నాయన్నారు.

ప్రతి యేడాది సుమారు 12 లక్షల మంది గుండె జబ్బులతో మరణిస్తున్నారని చెప్పారు. పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల ఆచార్యులు డాక్టర్ వై. అశోక్ గుండె జబ్బుల గురించి ప్రాక్టికల్‌గా నమూనాలతో వివరించారు. ఉదయం కాలేజీలో జరిగిన కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీరాం రజిత్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అధ్యక్షత వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్2 ప్రోగ్రాం అధికారి వి. శేషగిరిరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. భాగ్యకుమార్, అకడమిక్ అధికారి జె. పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

December 2016

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 01.12.2016 | NCC & NSS | World AIDS Day | World AIDS Day | Dr. Ranganath, Dermatologist, VIPULA Skin Care Clinic, VZA | 60 | HIV Prevention refers to practices done to prevent the spread of HIV / AIDS. | Lt. KPT Vijaya Bhaskar |





# ఎయిడ్స్‌ను తరిమి కొడదాం

**చిట్టినగర్,** ఎయిడ్స్‌ను తరిమి కొట్టేందుకు యువత ప్రతిన బూనాలని చర్మవైద్య నిపుణుడు డాక్టర్ పి.రంగనాథ్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్ మహమ్మారిని రూపుమాపేందుకు వ్యాక్సిన్ ఇటీవలే కనుగొన్నారని అన్నారు. అయితే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఎయిడ్స్ పరీక్షలు, మందులను అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. రజిత్‌కుమార్, నారాయణరావు, విజయభాస్కర్, టి.భాగ్యకుమార్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న రంగనాథ్, హాజరైన విద్యార్థులు

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 2.12.2016 & 3.12.2016 | Computers | International Conference | “Digital India – The Information for All” | Sri. Ravela Kishore Babu, Minister | 180 | Digital India is a project launched by the Govt. of India to ensure that Govt. services are made available to citizens electronically. | Smt. P. Bharathi Devi |






డిజిటల్ ఇండియా సాకారానికి కృషి

సావనీర్ విడుదల చేసిన మంత్రి రావెల, తదితరులు

**చిట్టినగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉండాలని డిజిటల్ ఇండియాను ప్రధాని నరేంద్ర మోదీ, దేశంలోనే తమ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు డిజిటల్ ఏపీ అనే నినాదంతో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రావెల కిషోర్‌బాబు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో కంప్యూటర్ సైన్సెస్ అండ్ అప్లయన్సెస్ ఆధ్వర్యంలో 'డిజిటల్ ఇండియా ది ఇన్‌ఫర్‌మేషన్ ఫర్ ఆల్' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును శుక్రవారం ప్రారంభించారు. డిజిటల్ ఏపీగా చంద్రబాబు మార్పులు తీసుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో పూర్తిగా డిజిటల్ విధానం అమలు చేసేందుకు ముందుకు వెళుతున్నామని అన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఐవో గంటా సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు వీలుగా తీర్చిదిద్దడంతో పాటుగా డిజిటల్ ఏపీగా మార్పు తెచ్చేందుకు వీలుగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కువైట్ ప్రభుత్వ సమాచార మంత్రిత్వశాఖ మేనేజర్ అండ్ కంట్రోలర్ డాక్టర్ సులేమాన్ మాట్లాడుతూ సాంకేతిక విప్లవం నేపథ్యంలో విస్తృతమైన పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగాధిపతి పద్మావతమ్మ మాట్లాడుతూ దేశంలో నగదురహిత సేవలను విస్తృతం చేయాలని భావిస్తున్న తరుణంలో సాంకేతిక అంశాలపై ఎంతమందికి అవగాహన ఉంటుందనే అంశాన్ని పరిశీలన చేయాలని సూచించారు. ముందుగా సావనీర్‌ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలహాబాదు ఐఐటీ ప్రొఫెసర్ సత్యవాణి, పారిశ్రామికవేత్త శ్రీధర్, గన్నవరం తాహసీల్దార్ ఎం.మాధురి, కళాశాల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, రజిత్‌కుమార్, ప్రిన్సిపల్ నారాయణరావు, కంప్యూటర్ విభాగాధిపతి పీఎల్.రమేష్, కన్వీనర్ పి.భారతి తదితరులు పాల్గొన్నారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 02.12.2016 | NCC & NSS | Awareness Program | World Pollution Prevention Day | Lt. Col. Mahesh Kumar, Commanding Officer, 17(A), Bn, VZA | All NCC & NSS Students | To create awareness on how to manage & control the industrial disaster as well as prevention of the pollution of water, air & soil. | Lt. KPTV Bhaskar |





### ప్రకృతిని పరిరక్షించాలి.. కాలుష్యాన్ని తరమాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యతతో పాటు కాలుష్యాన్ని తరిమి కొట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని 17 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ మహేష్‌కుమార్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో అదే స్థాయిలో కాలుష్య శాతం కూడా పెరుగుతుందని అన్నారు. మానవ అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను విరివిగా పెంచి, వాతావరణ కాలుష్యాన్ని తరిమి కొట్టే విధంగా భావి పౌరులు నడుం బిగించాలని సూచించారు. నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు సదస్సుకు హాజరయ్యారు. ఎన్‌సీసీ అధికారి ఎంఎస్ రావత్, ప్రిన్సిపల్ నారాయణరావు, భాగ్యకుమార్, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కావలెను
ప్రముఖ సర్వే కంపెనీ నందు పనిచేయుటకు
లేడీ టెలీకాలర్స్ కావలెను
Shop No: 358, మహాత్మా గాంధీ కమర్షియల్ కాంప్లెక్స్, గొల్లపూడి -VJA.
70932 60051

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 08.12.2016 | MBA | Guest Lecture | "Legal requirements for disclosure of Accounting Policies" | Mr. Ch. Amar Sudheer, Practicing Charted Accountant, VZA | 50 | He discussed about awareness on different accounting policies & their disclosure. He highlighted that the fundamental accounting assumptions underlie the pre financial statements. | Dr. Y. Narasimha Rao |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 09.12.2016 | Zoology | Internship Programme | Medical Transcription Inauguration | Mr. P. Satyanarayana, Certified Medical Coder | 30 | Internship Programme was conducted for 3 months for 25 students of B. Sc. CBZ. | Dr. V. Subhashini |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 15.12.2016 & 16.12.2016 | PG Chemistry | National Workshop | "Instrumental Methods of Chemical Analysis" | Prof. MV Basaveswara Rao, Special Officer, Dr. MRAR PG Centre, Nuzvid | 300 (Outside College Students) | Instruments have taken credence over classical methods of chemical analysis due to their speed, sensitivity, detection limit & several other factors. | Dr. G. Krishnaveni |






మాట్లాడుతున్న ఎంవి బసవేశ్వరరావు

# నైపుణ్యాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్

రసాయన శాస్త్ర విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని డాక్టర్ ఎంఆర్ అప్పారావు పిజి సెంటరు (నూజివీడు) స్పెషలాఫీసర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు అన్నారు. కెబిఎస్ కాలేజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఇన్‌స్ట్రుమెంటల్ మెథడ్స్ ఆఫ్ కెమికల్ అనాలసిస్ అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాపును గురువారం కాలేజీ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్క్‌షాపును ప్రారంభించిన బసవేశ్వరరావు మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో నేడు అనేక ఆవిష్కరణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టడం ద్వారా రసాయన శాస్త్రంలో పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకావం ఉందన్నారు. ఫార్మారంగ పారిశ్రామిక వేత్త అన్నం రామకృష్ణారావు మాట్లాడుతూ ఫార్మారంగంలో అద్భుతమైన ఉపాధి అవకాశాలున్నాయని, ఆయా అవకాశాలను రసాయన శాస్త్ర విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. కాలేజీ పాలక మండలి అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, ఎస్ రజిత్‌కుమార్, కాలేజీ ప్రిన్సిపాల్ వి.నారాయణరావు, రసాయన శాస్త్ర విభాగాధిపతి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

Fri, 16 December 2016
epaper.prajasakti.com/c/15486725

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 20.12.2016 | Commerce | Guest Lecture | “Personality Development" | Dr. PS Srinivas, Asso. Prof. VR Siddhartha Engineering College | 60 | Personality development is nothing but the act of moving from an alert & disinterested state of existence to a zealous motivated & joyous living one. | Dr. B. Ramaiah |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 21.12.2016 | Physics | Guest Lecture | "Energy Conservation" | Prof. C. Rambabu, Retired Principal, University College of Sciences, ANU | 70 | To highlight the importance of energy conservation & its use in our day to day life, its scarcity & its impact on sustainability of global eco system. | Dr. PB SandhyaSri |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Lecturers participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 22.12.2016 | Mathematics | Orientation Programme | "Maths Teachers Orientation Programme" | Sri. K. Durga Prasad, DYEO, VMC | 60 | M. Venkateswara Rao |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 27.12.2016 | MBA | Guest Lecture | Demonetization | Sri. YA Harinadh, Sr. Manager, Indian Bank | 30 | He discussed the content of demonetization & the pros & cons of demonetization. Though there are some initial problems faced by general public it is very important for a stable Finance system of the country. | Dr. Y. Narasimha Rao |





## 'నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు'

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పెద్ద నోట్ల రద్దు వల్ల దేశ ప్రజలు చిన్న పాటి సమస్యలు ఎదుర్కొంటున్న ప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని ఇండియన్ బ్యాంకు స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్ సీనియర్ మేనేజర్ వై.హరినాథ్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళా శాలలో ఎంబీఏ విభాగం ఆధ్వ ర్యంలో 'నోట్ల రద్దు-సమస్యలు-ప్రయోజనాలు' అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోట్ల రద్దు దేశ ఆర్థిక చరిత్రలో పెద్ద మార్పు అన్నారు. సకాలంలో ప్రత్యామ్నా యాలు అందుబాటులోకి రాకపో వడం., ప్రజలు అవసరానికి మించి నగదు కోసం ప్రయత్నిం చడం వంటి కారణాల వల్ల ఇబ్బం దులు ఎదురవుతున్న మాట వాస్తవమేనన్నారు. మరికొన్ని రోజులు ఈ ఇబ్బందులు కొనసాగే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా నగదు రహిత సేవలను వినియోగించు కునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రజలను నగదు రహిత సేవలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీజీ డైరెక్టర్ డీవీ. రమణమూర్తి, మజరున్నీసా, అధ్యా పకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరినాథ్

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 5.01.2017 to 9.01.2017 | DST | Science Camp | INSPIRE – 2017 | Prof. S. Ramakrishna Rao, VC, KRU | 150 | INSPIRE is an innovative programme sponsored & managed by the Dept. of Science & Technology. | Dr. V. Subhashini |






**శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజ్ఞానం పెంపొందించుకోవాలి**

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్రపంచ వ్యాపితంగా సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎస్.రామకృష్ణారావు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహకారంతో ఇన్‌స్పైర్ పేరిట జాతీయ స్థాయి కార్యశాలను జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులను, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాలు, వాటి ప్రయోగాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. నూజివీడు ఐఐటీ డైరక్టర్ ప్రొఫెసర్ వెంకటదాసు మాట్లాడుతూ మానవ సమాజ వికాసానికి శాస్త్ర సాంకేతిక రంగాలు ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయని అన్నారు. అందులో విద్యార్థులు మరిన్ని ఆవిష్కరణలు తీసుకురావాలని కోరారు. నేటి యువత వాటిని దేశంలోనే ఆవిష్కరించే విధంగా ముందుకు సాగితే దేశం ఉజ్వలంగా ఉంటుందన్నారు. ప్రముఖులు సాధించిన ప్రగతిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థి లోకం ఆచరిస్తే చక్కటి ఆవిష్కరణలకు నాంది పలక వచ్చన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు రావిక్రింది రామస్వామి మాట్లాడుతూ భావి శాస్త్రవేత్తలుగా మరిన్ని సేవలు అందించేందుకు ఇలాంటి వర్క్‌షాప్‌లు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, ఎస్.రజిత్‌కుమార్, కోశాధికారి తేలప్రోలు వీరయ్యగుప్తా, ప్రధానాచార్యులు నారాయణరావు, భాగ్యకుమార్, వంకదార వాసుదేవరావు, వర్క్‌షాప్ ఆర్గనైజర్ వి.సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఉపకులపతి రామకృష్ణారావు

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 11.01.2017 | NSS & NCC | Awareness Programme | "National Youth Day" Awareness Programme "Digital Transaction & Payment" | Sri. PSR Krishna, Lecturer, Computer Science, KBNC | 120 | To promote youth in the field of digital transaction and payment. | KPT Vijay Bhaskar |





పారదర్శకత కోసమే నగదు రహితం

మాట్లాడుతున్న డాక్టర్ నారాయణరావు.

హాజరైన ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వన్‌టౌన్: దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత సాధించేందుకే నగదు రహిత సేవలను ప్రవేశ పెడుతున్నారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పతకం, ఎన్సీసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవంలో నగదు రహిత ఆర్థిక లావాదేవీలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ దేశంలో నల్లడబ్బుగా పేర్కొంటున్న నగదు చెలమణి విస్తృతంగా ఉందన్నారు. కంప్యూటర్ విభాగ అధ్యాపకుడు కృష్ణ నగదు రహిత లావేదేవీలపై విద్యార్థులకు వివరించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, ఎన్సీసీ ఆఫీసర్ విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రొగ్రామ్ ఆఫీసర్, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రొగామ్ ఆఫీసర్ వీఎస్ రావు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సాక్షి Fri, 13 January 2017
epaper.sakshi.com//c/16186115

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 21.01.2017 | Mathematics & Statistics | Guest Lecture | "Carrier in Statistics" | Sri. P. Sita Rama Swamy, Director, Product Development, Clinasia Lab PVT. LTD. | 80 | Statistics is the study of the collection, organization analysis, interpretation & presentation of data. It is built up from the field of mathematics known as probability | M. Venkateswara Rao |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 10.01.2017 | Forum for Women Empowerment | Competitions | Rangoli Competitions | 40 | Dr. Ch. Anuradha |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 24.01.2017 | Commerce & Management | Guest Lecture | "Stock Exchange" | Sri. V. Santosh Reddy, Bombay | 70 | Stock Exchange provides facilities for issue & redemption of securities & other financial matters. | Dr. B. Ramaiah |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 25.01.2017 | NSS | Voter's Day | Voter's Day Celebrations | Dr. DV Ramana Murthy, Director, MBA, KBNC | 50 | The significance of this day is to encourage youngsters who have reached the age of 18 of the country to participate in the electoral process. | Sri. V. Seshagiri Rao |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Title of the Activity | Name of the Incharge |
| --- | --- | --- | --- |
| 26.01.2017 | Management | 68th Republic Day Celebrations | Dr. V. Narayana Rao |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 28.01.2017 | Forum for Women Empowerment | Guest Lecture | "The Problems faced by Women in Modern Society & their Studies" | Smt. Mariya Thavele, All India Secretary, AIDWA | 75 | Dr. Ch. Anuradha |





మహిళా చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలి

మాట్లాడుతున్న మరియం తవాలె

చిట్టినగర్, : ప్రభుత్వ విధానాల కారణంగా నిరాదరణకు గురవుతున్న మహిళా చట్టాల పరిరక్షణకు మహిళలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం తవాలె పిలుపునిచ్చారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ఐద్వా, కేబీఎన్ కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు-పరిష్కార మార్గాలు' అనే అంశంపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మహిళలు, విద్యార్థినులపై దాడులు, హింసాత్మక సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయన్నారు. ఎన్ని చట్టాలు వచ్చినా వాటిని నిలువరించలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ప్రభుత్వాలు చేపడుతున్న విధానాలే కారణమని ఆరోపించారు. ఆడపిల్ల జన్మిస్తే చాలు ఆమెను నరకయాతన పెడుతున్నారని, ఆ సంస్కృతి మారాలని అన్నారు. ఆడ పిల్ల అని తెలిస్తే గర్భంలోనే చంపే అనాగరిక చర్యలు మానుకోవాలని సూచించారు. మహిళా చట్టాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.శ్రీదేవి, డాక్టర్ అనూరాధ, గాదె ఆదిలక్ష్మి, పోలవల్లి, జానకి పాల్గొన్నారు.


# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 30.01.2017 | English | Guest Lecture | "Remembering Shakespeare" | Prof. T. Viswanadha Rao, Retd. Prof., Dept. of English, AU | 80 | Shakespeare's characters as destiny, Shakespeare's ability to transcend beyond his times & understanding Shakespeare in the modern educational era on the lines of trails of personality development. | E. Vara Prasad |



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వనాథరావు, హాజరైన విద్యార్థులు

**షేక్‌స్పియర్ సాహిత్యం అజరామరం**

**వన్‌టౌన్ :** ఆంగ్ల సాహితీవేత్త, నాటకకర్త విలియం షేక్‌స్పియర్ సాహితీ సేవ అజరామరమని ఆంధ్రా విశ్వవిద్యాలయం కాకినాడ క్యాంపస్ విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకుడు టి.విశ్వనాథరావు అన్నారు. కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్టుమెంట్ ఆఫ్ ఇంగ్లీషు ఆధ్వర్యంలో షేక్‌స్పియర్ వర్ధంతి సందర్భంగా 'షేక్‌స్పియర్ జ్ఞాపకాలు' పేరుతో సెమినార్ హాలులో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ షేక్‌స్పియర్ ఆంగ్ల సాహితీవేత్తగా ప్రపంచ సాహిత్యంలో తనదైన ముద్రవేసుకున్నారన్నారు. నాటక రంగంలో నాటక రచయితగా నటుడుగా విభిన్న కోణాల్లో ప్రపంచ నాటకాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఎస్.రజిత్‌కుమార్ ప్రిన్సిపాల్ వి.నారాయణరావు, విభాగాధిపతి ఈ.వరప్రసాద్, అధ్యాపకుడు ఎస్.విక్టర్ డేవిడ్ దినకరన్, సిహెచ్.అనురాధ, కె.రాధ, తదితరులు పాల్గొన్నారు.

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 31.01.2017 | Commerce & Management | Confluencia | Confluencia – 2K17 | Dr. B. Raja Gopal, RD, IGNOU | All Commerce Students | Various Competitions & cultural events were conducted to test their managerial skills & bring out the hidden talents among the students. | Dr. B. Ramaiah |






## ఉత్సాహంగా 'కాన్ఫ్లెన్సియా - 2 కే 17'

వన్‌టౌన్ : కేబీఎన్ కళాశాలలో 'కాన్ఫ్లెన్సియా–2 కే 17' పేరుతో జరిగిన రాష్ట్రస్థాయి మేనేజమెంట్ మీట్‌లో విద్యార్థులు సందడి చేశారు. ఇటీవల విడుదలైన చిత్ర గీతాలతో పాటుగా అనేక ఆల్బమ్స్ నుంచి పలు గీతాలకు నృత్యాలను ప్రదర్శించి విద్యార్థులు అలరించారు. 'రాజా మీరు కేక' చిత్రంతో మీ ముందుకు వస్తున్నానని ఆ చిత్ర ఫేమ్ నోయిల్ అన్నారు. 'కాన్ఫ్లెన్సియా–2కే17' ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన నోయిల్ మాట్లాడుతూ గతంలో తాను నటించిన పలు చిత్రాలను ఆదరించారని, అలాగే ప్రస్తుతం వస్తున్న 'రాజా మీరు కేక' చిత్రాన్ని కూడా ఆదరించాలని కోరారు.

యువత చేతిలోనే దేశభవిష్యత్ ఉందని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విజయవాడ రీజియన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాజగోపాల్ అన్నారు. ఉదయం జరిగిన ప్రారంభోత్సవ సభ ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని వెలికి తీసేందుకు ఈ విధమైన కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.

సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, కన్వీనర్ డాక్టర్ బెజవాడ రామయ్య, పీజీ డైరెక్టర్లు డాక్టర్ రమణమూర్తి, డాక్టర్ నరసింహారావు తదితరులు ప్రసంగించారు.

సాక్షి Wed, 01 February 2017
epaper.sakshi.com//c/16521391

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 14.02.2017 | Commerce | Guest Lecture | 'General Awareness on student Psychology" | Sri. B. Vamsi Kiran, Meditation Guru & Psychologist | 150 | General awareness about psychology of students towards studies & society. He also explained about the importance of mother in child psychology. | Dr. B. Ramaiah |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 18.02.2017 | Computers | Techno Banquet | Techno Banquet | Nikhil Siddhartha, Hero, Telugu Film Industry | All Computer Students | P. L. Ramesh |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 21.02.2017 | Telugu | Guest Lecture | "తెలుగు సాహిత్యంలో ప్రక్రియా వైభవం" | Sri. V. Venkata Siva Rama Krishna Murthy, Lecturer, Sanskrit | 70 | Dr. JV Chalapathi Rao |





# తెలుగు భాషా వైభవం అజరామరం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** తెలుగు భాషా వైభవం అజరామరమని సాహితీవేత్త వలివేటి వెంకటశివరామకృష్ణ మూర్తి అన్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు సాహిత్యంలో ప్రక్రియ వైభవం అనే అంశంపై కొత్తపేట కేబీఎన్ కళాశాలలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషలో అనేక సాహితీ ప్రక్రియలు ఉన్నాయని అన్నారు. తెలుగు భాష అన్ని ప్రక్రియలకు అనువైనది స్పష్టం చేశారు. పద్యం వంటి ప్రక్రియ ఏ సాహితీ ప్రక్రియలోనూ కనిపించదన్నారు. తెలుగు మాధుర్యాన్ని ఎంతో మంది అత్యద్భుతంగా వర్ణించారని వివరించారు. ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో జరిగే బోధన చాలా విజ్ఞానదాయకంగా ఉంటుందన్నారు. అయితే ప్రపంచంలో అంతరించే భాషల్లో తెలుగు కూడా ఒకటని అంతర్జాతీయ సంస్థలు తెలుపుతున్నాయని అన్నారు. అందుకే తెలుగు భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సూచించారు. కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవీ చలపతిరావు మాట్లాడుతూ తెలుగు భాషా మాధుర్యాన్ని వేల సంవత్సరాలుగా సాహితీమూర్తులు వివరిస్తూ వస్తున్నారని అన్నారు. మాతృభాష వైభవాన్ని తెలియజేసేందుకు తమ కళాశాల యాజమాన్యం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ నారాయణరావు, పీజీ కోర్సెస్ డైరెక్టర్ వై. నరసింహారావు, అధ్యాపకులు నాగరాజు, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాహితీవేత్త వెంకటశివరామకృష్ణమూర్తి

### మాతృభాష గొప్పతనం తెలిసేలా..

**కాళేశ్వరరావు మార్కెట్, న్యూస్‌టుడే:** పాతబస్తీలోని కూరపాటి పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ యుగంధరాచార్య తెలిపారు. మాతృ భాషపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఐక్యరాజ్య సమితి ఫిబ్రవరి 21వ తేదీని మాతృభాషా దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మాతృభాషపై అవగాహన కలుగుతుందని, భాషపై పట్టు సాధిస్తారని అన్నారు. విద్యార్థులకు 'తెలుగు ప్రాచీన- నవీన కవులు, తెలుగుభాషకు చేసిన సేవలు' అనే అంశంపై వివరించినట్లు తెలిపారు. తెలుగు ఉపాధ్యాయిని భారతి తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషా దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 21.02.2017 | Mathematics | Mathus – 2K17 | Mathus – 2K17 | Prof. PV Srinivasa Rao | 250 | M. Venkateswara Rao |






## శాస్త్ర సాంకేతిక రంగాలకు గణితమే మూలం

వన్‌టౌన్ :

శాస్త్ర సాంకేతిక రంగాలకు గణితమే మూలమని మిక్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ గణితశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ పి.వి.శ్రీనివాసరావు అన్నారు. కేబీఎన్ కళాశాల గణితశాస్త్రం, సాంఖ్యాక శాస్త్రాల సంయుక్త ఆధ్వర్యంలో 'మాథ్యుస్' పేరుతో గణిత శాస్త్ర విద్యార్థులకు మీట్‌ను బుధవారం నిర్వహించారు. సాయంత్రం జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గణితంపై పట్టు సాధించిన వారికి అపారమైన ఉపాధి అవకాశాలుంటాయన్నారు. కళాశాల అధ్యక్షుడు ఉప్పల సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కళాశాల కోశాధికారి తేలప్రోలు వీరయ్యగుప్తా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడడం ద్వారా ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెప్పారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు, అధ్యాపకుడు డాక్టర్ నవీన్ మాట్లాడారు.

విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న ప్రొఫెసర్ శ్రీనివాసరావు

సాక్షి Thu, 23 February 2017
epaper.sakshi.com//c/17068447

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 08.03.2017 | Forum for Women Empowerment | Women's Day | International Women's Day Celebrations | Smt. Chennupati. Vidya, Indian Politician | 250 | Smt. Chennupati. Vidya spoke about many issues related to women & she inspired the students with her speech | Dr. Ch. Anuradha |





చట్టసభల్లో మహిళల ప్రాధాన్యం పెరగాలి

మాట్లాడుతున్న లోక్‌సభ మాజీ సభ్యురాలు చెన్నుపాటి విద్య

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 11.03.2017 | Management | 52nd College Annual day Celebrations | Sri. Mandali Buddha Prasad, Deputy Speaker | All Students | Dr. V. Narayana Rao |






## శ్రమిస్తే లక్ష్యం సులువే

**ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్**

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు క్రమశిక్షణ, అంకిత భావం, శ్రమించేతత్వాన్ని అలవర్చుకుంటే లక్ష్యాన్ని చేరుకోవడం సులువవుతుందని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల 52వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధి అవకాశాలకు కావాల్సిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాజధాని నగరంగా విజయవాడ రూపొందుతున్న తరుణంలో అనేక ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులు ఎదగాలని చెప్పారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, ఎస్. రజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు సమాజంపై కూడా అవగాహన కల్పించేందుకు తమ ఎన్ఎస్ఎస్ విభాగం ఎంతగానో దోహదపడుతోందని అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థినులు చేసిన ర్యాంప్ వాక్ ఆకట్టుకుంది. కళాశాల ఉపాధ్యక్షుడు వకదారు వాసుదేవరావు, రాజేశ్వరరావు, ప్రిన్సిపల్స్ నారాయణరావు, భాగ్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

**మాట్లాడుతున్న ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్**

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Title of the Activity | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|
| 13.03.2017 | Placement Cell | Placement day of KBN College, BANDHAN | All PG Students | B. Srinivas Reddy |






# ఉపాధి అంశాలపై పట్టు అవసరం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు ఉపాధి పొందే అంశాలపై పట్టు సాధించి ఆ దిశగా ముందుకు సాగాలని కొత్తపేట కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు అన్నారు. కళాశాలలో ప్లేస్‌మెంట్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోమైనా, వ్యాపారమైనా తమలోని నైపుణ్యాలకు పదును పెట్టినప్పుడే విజయావకాశాలు సొంతం అవుతాయని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధి రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, వాటిని అర్థం చేసుకొని పట్టు సాధించాలని సూచించారు. విద్యార్థులు చేసే డిగ్రీలు జ్ఞానాన్ని మాత్రమే అందిస్తాయని, ఉపాధి చూపవని చెప్పారు. విద్యార్థులు సంపాదించిన జ్ఞానంతోనే ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధి పొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో పీజీ కళాశాల డైరెక్టర్ డీవీ రమణమూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నారాయణరావు

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Title of the Activity | No. of Students participated | Details of Resource Person | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 15.03.2017 | NSS | Blood Donation Camp | 70 | Dr. Garre Sankar, Psychiartist | B. Srinivas Reddy |







రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం చేస్తున్న కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వన్‌టౌన్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని మానసిక వైద్య నిపుణుడు గర్రె శంకర్ అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కళాశాలలో ఆయన బుధవారం ప్రారంభించారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు పోతాయన్నారు. కళాశాల విద్యార్థులు ఏటా పలు దఫాలుగా రక్తదానం చేయటం అభినందనీయమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఏటా తమ విద్యార్థులు సుమారు రెండు వందల యూనిట్లుకు తగ్గకుండా రక్తదానం చేస్తున్నారని వివరించారు. ఎవరికైనా అత్యవసరమని తెలిస్తే ఆ బ్లడ్ గ్రూప్ విద్యార్థులు రక్తదానం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ జే.పాండురంగారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ పీవోలు వి.శేషగిరిరావు, ఎం.సాంబశివరావు, అధ్యాపకులు టి.విజయబాబు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

సాక్షి Thu, 16 March 2017
epaper.sakshi.com//c/17601780

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Title of the Activity | No. of Students participated | Details of Resource Person | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 20.03.2017 | MBA | MAST – 2K17 | All MBA & M.Com Students | Sri N. Ramalingaiah, DGM, KVB, Vijayawada Branch | Dr. Y. Narasimha Rao |






# శ్రమిస్తే విజయం సొంతం

కరూర్ వైశ్యా బ్యాంక్ విజయవాడ రీజియన్ డీజీఎం ఎన్.రామలింగం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రామలింగం

ఆకట్టుకున్న సంప్రదాయ నృత్యం

ఉర్రూతలూగించిన ర్యాంప్‌వాక్

Tue, 21 March 2017

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Title of the Activity | No. of Students participated | Details of Resource Person | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 22.03.2017 | Consumer Club | "Inception Meeting of Consumer Club" | 120 | Dr. Ch. Divakar Banu. Principal, Smt. VDS Law College, Kanuru | T. Vijaya Babu |






# వినియోగదారులకు అండగా చట్టాలు

వన్‌టౌన్ : వినియోగదారులకు అండగా చట్టాలు ఉన్నాయని వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివాకర్‌బాబు అన్నారు. కేబీఎస్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కన్స్యూమర్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ దివాకర్‌బాబు క్లబ్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ జాతి భద్రతతో సమానమన్నారు. నేడు వినియోగదారులను ప్రకటనల రూపంలో కంపెనీలు దారుణంగా మోసగిస్తున్నాయన్నారు. వినియోగదారుల కొనుగోలు శక్తిని ప్రకటనలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, తత్ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వినియోగదారులను చైత న్యవంతం చేయటానికి వినియోగదారుల సంక్షేమ చట్టం 1986లో రూపొందించారన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్.రజిత్‌కు మార్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల విషయంలో విద్యార్థులను చైతన్యవంతం చేయటానికి ఈ క్లబ్ దోహదపడతుందన్నారు. ఈ సభకు డాక్టర్ వి.నారాయ ణరావు అధ్యక్షత వహించగా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.భాగ్యకుమార్, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ బెజవాడ రామయ్య, క్లబ్ కన్వీనర్ టి.విజయబాబు పాల్గొని ప్రసంగించారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ దివాకర్

Thu, 23 March 2017

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Brief Report of the Activity | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|---|
| 27.03.2017 | UGC Women Studies' Centre | National Seminar | "The Science Behind Ageing: Can Science Modulate the Process" | Dr. I. Rama Subba Reddy, Psychiatrist | 200 | This Seminar is being organized with a hope of reflecting the entire picture of the health status of elderly people. To guide all circles in the society & the community to pay more attention to health. | Smt. A. Krishna Priya |



# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 30.03.2017 | Forum for Women Empowerment | Coaching Camp | Inauguration of Free Summer Coaching Camp for Women | Dr. A. Prameela Rani, Principal, university College of Pharmaceutical Sciences, ANU | 800 (Trainees) | Dr. Ch. Anuradha |






# మహిళా సాధికారతతోనే అభ్యున్నతి

ఏఎన్‌యూ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ప్రిన్సిపాల్ ఎ.ప్రమీలారాణి

మాట్లాడుతున్న ప్రమీలారాణి

పాల్గొన్న విద్యార్థినులు

వన్‌టౌన్ :
మహిళా సాధికారత సాధించినప్పుడే సమాజ అభ్యున్నతి సాధ్యమవుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ప్రిన్సిపాల్ ఎ.ప్రమీలారాణి తెలిపారు. కేబీఎన్ కాలేజీ ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ఉచిత వేసవి చేతి వృత్తుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళల ఆర్థిక పరిపుష్టికి ఇలాంటి శిక్షణ దోహదపడుతుందన్నారు. ఎలీప్ చైర్‌పర్సన్ కోడూరు కనకదుర్గ మాట్లాడుతూ తెలుసుకోవాలనే ఆసక్తితో పాటుగా సాధించాలనే పట్టుదల ఉంటే పారిశ్రామికంగా మహిళలు ఎదిగేందుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరావు మాట్లాడుతూ మహిళల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, పీజీ కోర్సుల డైరెక్టర్ వై.నరసింహారావు, అకాడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్య కుమార్, మహిళా సాధికారత వేదిక కన్వీనర్ సీహెచ్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 31 March 2017
epaper.andhrajyothy.com//c/17960488

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | Name of the Incharge |
|---|---|---|---|---|---|
| 21.04.2017 | Management | Meeting | Academic Council Meeting | Dr. N. Usha, HOD, English, KRU | Dr. V. Narayana Rao |





# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE, VIJAYAWADA

KOTHAPETA, VIJAYAWADA – 520 001.

## College Activity Register 2016-17

| Date | Organized by | Nature of Activity | Title of the Activity | Details of Resource Persons | No. of Students participated | Name of the Incharge |
|---|---|---|---|---|---|---|
| 05.05.2017 | Forum for Women Empowerment | Coaching Camp | Valedictory of Free Summer Coaching camp | Smt. Surya Kumari, EO, Durga Temple, VZA | 800 (Trainees) | Dr. Ch. Anuradha |





# మహిళలు ఉన్నతంగా ఎదగాలి

## దుర్గగుడి ఈవో సూర్యకుమారి

మాట్లాడుతున్న ఈవో సూర్యకుమారి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** మహిళలు తమకు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎ.సూర్యకుమారి సూచించారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు 40 రోజుల పాటు నిర్వహించిన ఉచిత ఉపాధి కోర్సుల ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఇంకా అనుకున్న స్థాయిలో అభివృద్ధిని అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకునే విధంగా ముందుకు సాగడం లేదని అభిప్రాయపడ్డారు. అనేక రంగాల్లో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. వాటిని తెలుసుకొని అందిపుచ్చుకునేందుకు అడుగులు వేయాలని సూచించారు. కేబీఎన్ కళాశాల యాజమాన్యం పుష్కర కాలంగా వేలాది మంది మహిళలకు ఉచితంగా ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎలిప్ నగర అధ్యక్షురాలు కనకదుర్గ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా మహిళల వికాసానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. పారిశ్రామికంగా ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించే విధంగా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోందని అన్నారు. చేతి వృత్తుల్లో శిక్షణ పొందిన మహిళలు సాధన చేసి ముందుకు సాగినప్పుడే ఆయా రంగంలో మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, ఎస్.రజిత్‌కుమార్ మాట్లాడుతూ 12 ఏళ్లుగా 13 వేల మంది మహిళలకు వివిధ చేతి వృత్తుల్లో శిక్షణ ఇచ్చామని చెప్పారు. విద్యారంగంలోనే కాకుండా సామాజిక సేవా రంగాల్లో తాము ముందున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ నారాయణరావు, భాగ్యకుమార్, అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.